నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

11కేవీ ఫీడర్ల పరిధిలోని విద్యుత్ తీగల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 31: కేపీహెచ్‌బీ కాలనీ విద్యుత్ డివిజన్ పరిధిలో.. రవి వైద్యశాల, ప్రసాద్ వైద్యశాల, రోడ్డు నంబర్ 1, ధనలక్ష్మి సెంటర్, ఈడబ్ల్యూఎస్ గృహాలు, రోడ్డు నంబర్ 3 శివాలయం, జీహెచ్ఎంసీ పార్కు, కాలనీ 5వ ఫేజ్‌లోని రోజరీ స్కూల్, టెలీఫోన్ ఎక్స్‌చెంజ్, డీ మార్ట్ రోడ్డు, గౌతమ్ మెడల్ స్కూల్ పరిసర ప్రాంతాలు...

మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 3.30 గంటల వరకు

ఎంఆర్‌వో కార్యాలయం రోడ్డు, పాకిస్థాన్ ఏరియా, పోస్టాఆఫీస్, ఎల్ఐజీ చాకలీ డబ్బా, శివాలయం రోడ్డు, మహారాష్ట్ర బ్యాంక్, గ్లోబల్ ఎడ్జ్ స్కూల్, ఆర్ఆర్ చికెన్ సెంటర్, ధన లక్ష్మి సెంటర్ పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 3 గంటల వరకు

కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్ 1 చైతన్య బార్ అండ్ రెస్టారెంట్, ఆర్ఎస్ బ్రదర్స్, శివమ్స్ వరల్డ్, సితరా హోటల్, రిలయన్స్ గ్రాండ్, మసీదు పరిసర ప్రాంతాలు.

ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

బాలాజీనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలో.. హబీబ్‌నగర్, అంజనేయనగర్ రోడ్డు నంబర్ 1, ప్రగతినగర్, వసుందర వైద్యశాల, పవర్‌నగర్, మూసాపేట పరిసర ప్రాంతాలలో...

మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు

కేపీహెచ్‌బీ కాలనీ 15వ ఫేజ్, కైత్లాపూర్ పరిసర ప్రాంతాలు.

ఉదయం 10.30 నుంచి ఒంటి గంట వరకు

బాలానగర్, మే 31: భూదేవి సబ్ స్టేషన్ పరిధి రాంరాజ్‌నగర్ ఫీడర్ పరిధిలో.. రాంరాజ్‌నగర్, ఎండీఎఫ్ రోడ్డు, శంకర్ ఎన్‌క్లేవ్, సమతానగర్ పరిసర ప్రాంతాలు

మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు

గన్‌రాక్ సబ్ స్టేషన్ పరిధి ఎండీఎఫ్ ఫీడర్ పరిధిలో.. మానస సరోవరం ఫేజ్-1,2,3, ఎల్బీనగర్, గంగపుత్ర సంఘం, భవానీనగర్ పరిసర ప్రాంతాలు

ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు..

జగద్గిరిగుట్ట, మే 31: జగద్గిరిగుట్ట సబ్‌స్టేషన్ పరిధిలో.. శ్రీనివాసనగర్ ఫీడర్ పరిధిలోని శ్రీనివాసనగర్, రింగుబస్తీ, లెనిన్‌నగర్ పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 4గంటల వరకు

మఖ్దూంనగర్ ఫీడర్ పరిధిలో.. మఖ్దూంనగర్, సీసలబస్తీ, పొలాలబస్తీ పరిసర ప్రాంతాలు

ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు

మాదాపూర్, మే 31: అల్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని అల్లాపూర్ ఫీడర్ పరిధిలో.. ఇండోర్ స్టేడియం, రహీం హోమ్స్, కేజీఎన్ దర్గా, ఫ్రెండ్స్ కాలనీ, లక్ష్మీనగర్ ప్రాంతాలు.

మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు

ఎస్‌బీఐ ఫీడర్.. విష్ణు విస్తారా అపార్ట్‌మెంట్స్, ఎస్‌బీఐ కాలనీ వాటర్ ట్యాంక్ ప్రాంతాలు.

ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు,

హఫీజ్‌పేట్ ఫీడర్ పరిధిలో.. హఫీజ్‌పేట్ ప్రధాన రహదారి, ఓల్డ్ హఫీజ్‌పేట్, శ్రీనగర్ కాలనీ, యూత్ కాలనీ, దేవి హోమ్స్, జీహెచ్ఎంసీ వార్డ్ కార్యాలయం పరిధిలో, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు

మైత్రినగర్ ఫీడర్ పరిధిలో.. ఆల్విన్ కాలనీ ప్రధాన రహదారి, జనప్రియ 1,2,3,4,5,6, జనప్రియ నగర్, భాను టౌన్‌షిప్ పరిసర ప్రాంతాలు.

ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు,

చందానగర్ సబ్‌స్టేషన్ ఆర్‌టీసీ కాలనీ ఫీడర్ పరిధిలో.. ల్యాండ్ మార్క్ రెసిడెన్సీ, ఆర్టీసీ కాలనీ, జెనిసిస్ స్కూల్, సప్తగిరి ఎన్‌క్లేవ్, తులసీ రాం చాంబర్స్ పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు

ఆల్విన్ కాలనీ ఫీడర్ పరిధిలో.. మైత్రినగర్ ఫేజ్-1, మదీనాగూడ విలేజ్, ద్యానిష్ అపార్ట్‌మెంట్స్, కల్కి హైట్స్, జీ హబిటాట్, కలాం అంజిరెడ్డి స్కూల్, పైపులైన్ రోడ్డు పరిసరాలు.

ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

శేరిలింగంపల్లి, మే 31: నలగండ్ల సబ్‌స్టేషన్ పరిధిలో.. దూబేకాలనీ, ఆదర్శనగర్, నెహ్రూనగర్, గోపీనగర్ పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్ర 3.30 గంటల వరకు

నలగండ్ల, నలగండ్ల హుడాకాలనీ, డీమార్టు ఏరియా, మెడ్‌ప్లస్ ఏరియా ప్రాంతాలు.

ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

కొండాపూర్, మే 31: కొత్తగూడ సబ్‌స్టేషన్ పరిధిలో గాయత్రి లేఅవుట్, కాంతివనం, సెంట్రల్ పార్క్ ఫేజ్ -2, శిల్పా వ్యాలీ, మాధవహిల్స్, జేవీజీ హిల్స్, అంజయ్యనగర్, రాజీవ్‌నగర్, వడ్డెర బస్తీ, రోలింగ్ హిల్స్, బాబుఖాన్ లేన్ పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు రాజరాజేశ్వరీనగర్ పరిసరాలు.

చందానగర్‌లో... ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పీజేఆర్ ఎన్‌క్లేవ్, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు భవానిపురం, రెడ్డి కాలనీ, శంకర్‌నగర్ విల్లాస్ పరిసర ప్రాంతాలు.

మధ్యాన్నం 2నుంచి 4.30గంటల వరకు

మియాపూర్, మే 31: ప్రశాంత్‌నగర్ ఫీడర్ పరిధిలో.. ప్రశాంత్‌నగర్, మయూరీనగర్, సాయిబాబా టెంపుల్, వాటర్ ట్యాంక్ లేన్, ఓల్డ్ ఏజ్ హోమ్, జీఎల్ఆర్ కామన్ పరిసర ప్రాంతాలు, ఏజీ స్పోర్ట్స్ ఏరియా, మయూరీనగర్ ఓల్డ్ ఏజ్ హెం రోడ్, కోరకొండ పాఠశాల పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు తెలిపారు.

బైక్‌దొంగల అరెస్ట్.. వాహనాలు స్వాధీనం

కుత్బుల్లాపూర్, మే 31: బైక్ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు పోలీసులకు పట్టుబడ్డారు. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ రాములు శుక్రవారం వివరాలు వెల్లడించారు. కామారెడ్డి జిల్లా ఈసాయిపేట్ గ్రామానికి చెందిన నవీన్‌గౌడ్(34) ఆటో మోకానిక్, దేవరాజ్(32) పెయింటర్. సమీప గ్రామం లింగాపూర్ నివాసి ప్రశాంత్(19) నవీన్‌వద్ద సహాయకుడిగా పని చేస్తున్నాడు. ఆర్థిక సమస్యలు రావడంతో పాటు జల్సాలకు కావాల్సిన డబ్బులకోసం ముగ్గురూ జట్టు కట్టారు. జనసంచారం తక్కువగా ఉండే కాలనీల్లో ఇండ్ల ముందు నిలిపిన బైక్‌లు చోరీ పాల్పడుతున్నారు. చోరీ చేసిన వాహనాలను దేవరాజ్ విక్రయించగా వచ్చిన సొమ్మును అందరూ పంచుకుంటున్నారు. వీరిపై రాచకొండ, సైబరాబాద్, సంగారెడ్డి కమిషనరేట్ల పరిధిలో 17 కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో నిందితులను పట్టుకున్న పోలీసులు వారివద్దనుంచి 20 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. మేరకు ముగ్గురినీ రిమాండుకు పంపారు. సమావేశంలో సీఐ విజయ్‌వర్ధన్, డీఐ నర్సింహరాజు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుడికి మూడేండ్ల జైలు

దుండిగల్, మే 31: దుండిగల్ పీఎస్ పరిధిలో 2019లో జరిగిన ఓ హత్యాయత్నం కేసులో నిందితుడికి మేడ్చల్ కోర్టు మూడేండ్ల జైలు శిక్ష, రూ.100ల జరిమానా విధించింది. ఒకవేళ జరిమానా చల్లించని పక్షంలో 15 రోజుల సాధారణ జైలు జీవితం అనుభవించాలని తీర్పునిచ్చింది. పోలీసుల కథనం ప్రకారం... బాచుపల్లికి చెందిన నవీన్ గాజులరామారంలోని తన స్నేహితుడైన కిశోర్ ఇంట్లో 2019, ఆగస్టు 16న జరిగిన బోనాల పండుగకు హాజరయ్యాడు. ఈ నేపథ్యంలో అదే బస్తీకి చెందిన మరో స్నేహితుడు రవి యాదవ్‌తో కలిసి బయటకు వెళ్లి వస్తుండగా.. జహీరుద్దీన్, ఖాజా, షేక్ రఫీతో గొడవ జరిగింది. కొద్ది సేపటి తర్వాత ముగ్గురు కలిసి కత్తితో నవీన్‌పై దాడిచేసి గాయపర్చారు. నవీన్‌ను ఆస్పత్రిలో చేర్చించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నిందితులపై కేసు నమోదు చేసిన పోలీసులు, విచారణ పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పుర్వాపరాలను పరిశీలించిన మేడ్చల్ సెషన్స్ జడ్జి నిందితుల్లో ఒకరైన రఫీకి మూడేండ్ల జైలు శిక్షతో రూ.100ల జరిమానా విధించింది. జహీర్ మైనర్ కావడంతో అతడి కేసు అత్వేల్లి జువైనల్ కోర్టులో పెండింగ్‌లో ఉంది. గతంలో దుండిగల్ పీఎస్ పరిధిలోకి వచ్చిన ఈ కేసును ప్రస్తుతం సూరారం పోలీస్టేషన్‌కు బదిలీ చేశారు.

పొగాకు అనర్థాలపై అవగాహన కల్పించాలి

శేరిలింగంపల్లి, మే 31: పొగాకు ఉత్పత్తులతో కలిగే అనార్థాలపై యువతకు అవగాహన కల్పించాలని మాదాపూర్ జోన్ అడిషనల్ డీసీపీ జయరాం తెలిపారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు ఉత్పత్తుల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని రూపొందించిన కరపత్రాన్ని శుక్రవారం ఏడీసీపీ జయరాం అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణి సాంబశివరావు, జనార్దన్, నాలం శ్రీను, ధర్మసాగర్, జీవీ రావు, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తుల బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన కరపత్రాన్ని అవిష్కరిస్తున్న మాదాపూర్ ఏడీసీపీ జయరాం

బొటానికల్ గార్డెన్‌లో వరల్డ్ హైపర్‌టెన్షన్ డే

శేరిలింగంపల్లి, మే 31: కొత్తగూడ బొటానికల్ గార్డెన్‌లో హోలిస్టిక్ హాస్పిటల్ అధ్వర్యంలో శుక్రవారం ''వరల్డ్ హైపర్ టెన్షన్ డే'' సందర్భంగా ప్రత్యేక ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హోలిస్టిక్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వీసీ రామచంద్ర హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హోలిస్టిక్ హాస్పటల్ సీఈఓ హనుమాన్ ప్రసాద్, చీఫ్ ఆపరేషన్ అధికారి శివకుమార్, సీనియర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ నాగరాజు, బొటానికల్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన గో కాస్మో ఆస్ట్రానమి ఫెయిర్

దుండిగల్, మే 31: బౌరంపేట్(బాచుపల్లి)లోని ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్‌లో 'గో కాస్మో యువర్ టికెట్ టు స్పేస్' పేరిట మూడు రోజులపాటు నిర్వహించనున్న ఆస్ట్రానమి ఫెయిర్ శుక్రవారం ప్రారంభమైంది. ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ జోనల్ హెడ్ ఎన్.రవినాయక్, అకాడెమిక్స్ వీపీ.అన్నా మారియ నొరోన్హా, స్టూడెంట్ వెల్ఫేర్ అకాడెమిక్స్ వీపీ, హర్షా గుప్తా, బౌరంపేట్(బాచుపల్లి) క్యాంపస్ ప్రిన్సిపాల్ తబస్సుమ్ జైదీ, ముఖ్య అతిథులుగా పాల్గొని కాస్మో యువర్ టికెట్ టు స్పేస్‌ను ప్రారంభించారు.

దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడంలో సాంకేతికతల వినియోగంపై సదస్సు

కొండాపూర్, మే 31: భారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడంలో అభివృద్ధి చెందిన సరికొత్త సాంకేతికతల వినియోగంపై గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ ఆడిటోరియంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ బీజే రావు ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సును అంతర్జాలంలో నిర్వహించారు. ఈ సదస్సులో న్యూ ఢిల్లీ యునెస్కో సాంస్కృతిక శాఖాధిపతి జున్షీ హాన్ ముఖ్య అతిథిగా పాల్గొని దేశ సాంస్కృతి, వైవిధ్యాన్ని కాపాడటంలో సాంకేతికత యొక్క వినియోగంపై ప్రసంగించారు. సదస్సులో సాహిత్యం, భాషాశాస్త్రం, జానపద, సంస్కృతి అధ్యయనాలకు చెందిన ప్రముఖ పండితులు పాల్గొని ప్రసంగించారు. సాంకేతికతను వినియోగించడంలో ఉన్న పక్షపాతాలు, అసమానతలు పరిష్కరించడంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ డీన్ ప్రొఫెసర్ జే.ప్రభాకరరావు, సీసీఆర్‌టీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ కుమార్, ప్రొఫెసర్ ప్రమోద్ నాయర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రో హెయిర్ అండ్ గ్లో స్కిన్ క్లినిక్ ప్రారంభం...

కేపీహెచ్‌బీ కాలనీ, మే 31 : కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ గ్రో హెయిర్ అండ్ గ్లో స్కిన్ క్లినిక్‌ను సంస్థ ఫౌండర్ శరణ్‌వెల్, విజేత సూపర్ మార్కెట్స్ ఎండీ జగన్మోహన్ రావు ప్రారంభించారు.

యువతి ఆత్మహత్య కేసులో నిందితుడి రిమాండ్

జీడిమెట్ల, మే 31: ప్రేమించమని వెంటపడి.. తీరా ప్రేమించకా పెళ్లి చేసుకోనని యువకుడు చెప్పడంతో మనస్తాపానికి గురై ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న కేసులో నిందితుడిని శుక్రవారం జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ ఎసీపీ హన్మంత్ రావు వివరాలను వెల్లడించారు. షాపూర్‌నగర్ ఎన్ఎల్‌బీ నగర్‌కు చెందిన అఖిల (22)ను ప్రేమించమని అదే ప్రాంతానికి చెందిన ఓరుగంటి అఖిల్ సాయి గౌడ్ వెంట పడ్డాడు. తీరా ప్రేమించకా అఖిల్ సాయిగౌడ్ ముఖం చాటేయడంతో మనస్తాపానికి గురైన యువతి 28వ తేదీన ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు నిందితుడు అఖిల్ సాయి గౌడ్‌ను శుక్రవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 31: కూకట్‌పల్లి హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ముందస్తుగా పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హనుమంతుడి కృపతో కూకట్‌పల్లిలోని ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ పూజలు చేసినట్లు తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు, భక్తులు ఉన్నారు.

కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు...

డ్రైవర్లకు జీతం డబ్బులను అందజేస్తున్న కార్మిక సంఘం నాయకుడు రవిసింగ్

కేపీహెచ్‌బీ కాలనీ, మే 31: పొట్టకూటి కోసం కష్టపడి పనిచేసే కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. నగరంలోని బోల్లారం ఇండస్ట్రియల్ ఏరియాలోని ఇన్‌ఫ్రా మార్కెట్ ఆర్ఎంసీ ప్లాంట్ రెడీమిక్స్ కంపెనీలో మున్నాలాల్, మచ్లాల్, సికిందర్, సత్యానందన్, లాల్‌బహదూర్ అనే ఐదుగురు డ్రైవర్లు గత కొన్ని సంవత్సరాలు పనిచేసి.. కంపెనీ నిర్వాహకులు జీతం డబ్బులు సక్రమంగా ఇవ్వకపోవడంతో ఇటీవలే పనిమానేశారు. ఈ ఐదుగురికి సంబంధించిన జీతం డబ్బులు రూ.2 లక్షలు ఇవ్వాలని వారు కోరగా.. రెడీమిక్స్ కంపెనీ యాజమాన్యం నిరాకరించింది. దీంతో బాధిత డ్రైవర్లు రవిసింగ్‌ను ఆశ్రయించగా.. రెడీమిక్స్ యాజమాన్యంతో మాట్లాడి.. ఐదుగురు డ్రైవర్లుకు రావాల్సిన రూ.2 లక్షల జీతం(వేతనం) డబ్బులను ఇప్పించాడు. డ్రైవర్లు.. కార్మిక సంఘం నాయకుడు రవిసింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నేతలు అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ తదితరులు ఉన్నారు.

మాదాపూర్ సర్కిల్ పరిధిలోని మల్లన్న టెంపుల్ సమీపంలో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన జీహెచ్ఎంసీ సీనియర్ కార్మికుడు రాజు.
– మాదాపూర్, మే 31

ఎమ్మెల్సీకి వినతులు

దుండిగల్, మే 31: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు శనివారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ, తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా నిరంతరం అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

బాలానగర్, మే 31 : ఫతేనగర్ డివిజన్ పరిధి జవహర్‌నగర్‌కాలనీలోని కనకదుర్గా దేవి, శీతలాదేవి, కాళికాదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం వైశాఖ శుద్ధ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఆలయ పూజారి దోర్భల కాశీనాథ్‌శర్మ నేతృత్వంలో ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రామాలయంలో మండలి పూజ

పాల్గొన్న కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

దుండిగల్, మే 31: బాచుపల్లి కౌసల్య కాలనీలో వేంకటేశ్వర రామాలయంలో శుక్రవారం 41వ రోజు మండలి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ ఆగంరాజు ముదిరాజ్‌తో కలిసి కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 17 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రవీందర్‌రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ భద్రి, బీసీసెల్ అధ్యక్షుడు చందు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా తెలంగాణ రాష్ట్ర అవిర్భావ వేడుకలు

కొవ్వొత్తుల ర్యాలీని విజయవంతం చేద్దాం..

ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరెకపూడి గాంధీ, కేపీ.వివేకానంద్

కేపీహెచ్‌బీ కాలనీ/మియాపూర్/దుండిగల్, మే 31 : తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నేతలు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తెలిపారు. వేడుకల్లో భాగంగా శనివారం సాయంత్రం నగరంలోని గన్‌పార్క్ అమరవీరుల స్తూపం నుంచి అమరజ్యోతి వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఆదివారం ఉదయం కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయని.. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శృంగేరి శంకరమంఠంలో రేపు ఉచిత వైద్యశిబిరం

అల్లాపూర్, మే 31: మోతీనగర్‌లోని శారదా శృంగేరి శంకరమంఠం 25వ వార్షికోత్సం సందర్భంగా రేపు ఆదివారం మహిళలకు ఉచిత వైద్యం శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు సేవాభారతి ట్రస్ట్ సభ్యులు బైరెడ్డి తెలిపారు. జేజే హాస్పిటల్, సేవాభారతి ట్రస్ట్, సాయి ప్రసాద్ సేవా ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత వైద్యం శిబిరంలో స్త్రీలకు సంబంధించిన ఆరోగ్య విషయాలపై సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ జయంతిరెడ్డి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి.. ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నారని తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ

కూకట్‌పల్లి డిపోకు చెందిన పలువురు ఆర్టీసీ ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. శుక్రవారం డిపో ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డీఎం ఇసాక్ ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులను సహోద్యోగులు ఘనంగా సత్కరించారు. శేష జీవితంలో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు, మల్లారెడ్డి, ఐలయ్య, మురళీ కృష్ణ, రాజ్‌కుమార్, శ్రీనివాస్, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు. *– బాలానగర్, మే 31*

పదవీ విరమణ పొందిన సిబ్బందికి సన్మానం

కొండాపూర్, మే 31 : కొండాపూర్‌లోని 8వ పోలీస్ బెటాలియన్‌లో సేవలందించి పదవీ విరమణ పొందిన సిబ్బందిని బెటాలియన్ కమాండెంట్ సన్నీ ఘనంగా సన్మానించారు. బెటాలియన్‌లో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందుతున్న ఆర్ఎస్ఐ మోహన్ రామ్, జూనియర్ అసిస్టెంట్లు కే.ప్రభాకర్, జే.సత్యనారాయణను శుక్రవారం సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ బీవీ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్లు రాంబాబు, నాగభూషణం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆచార్య దార్ల సేవలు శ్లాఘనీయం



ఆచార్య దార్లను అభినందిస్తున్న అధ్యాపకులు

కొండాపూర్, మే 31 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని శాఖాధ్యక్షుడిగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు చేసిన సేవలు ప్రసంశనీయమని ఆచార్య గోనానాయక్ అన్నారు. తెలుగు శాఖ అధ్యక్షుడిగా శుక్రవారం వెంకటేశ్వరరావు పదవీకాలం ముగియడంతో అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధ్యాపకులు మాట్లాడుతూ... తెలుగుశాఖ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం దార్ల చేసిన సేవలను ప్రసంశించారు. శాఖాధ్యక్షులుగా తన విధులను నిర్వర్తిస్తూనే, మరొకవైపు పాఠాలు చెబుతూ.. పరిశోధన చేయిస్తూ, వ్యక్తిగంగా తను రచనతో పాటు సాహిత్య కార్యక్రమాల్ని కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో మానవీయ శాస్త్రాల విభాగం పీఠాధిపతి ఆచార్య జంధ్యాల ప్రభాకరరావు, ఆచార్య విజయలక్ష్మి, ఆచార్య వంగరి త్రివేణి, డాక్టర్ బీ.తిరుపతి, డాక్టర్ బీ.భుజంగరెడ్డి, డాక్టర్ పీ.విజయ్‌కుమార్, డాక్టర్ బీ.లత, స్వాతి, దయాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.